నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 24 అక్టోబరు 2024 | పేజీలు 8




# ఎస్ఆర్‌బీసీ కాలువకు గండి

- నీట మునిగిన పంట పొలాలు..
- నష్టపోయిన రైతన్నలు


ఎస్ఆర్‌బీసీ కాలువకు గండి పడడంతో వృధాగా పోతున్న నీరు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్:** కోవెలకుంట్లలోని ఎస్ఆర్‌బీసీ ప్రధాన కాలువకు గుంజలపాడు గ్రామం వద్ద బుధవారం తెల్లవారుజామున గండి పడడంతో నీరంతా పొలాల్లో చేరింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. గుంజలపాడు రోడ్డులోని 10వబ్లాకు కాలువ వద్ద పడిన గండితో నీరు ఎక్కువగా పంట పొలాల్లోకి చేరింది.దీంతో జొన్న, పత్తి పంటల్లోకి నీరు చేరి రైతులు ఇబ్బంది పడ్డారు. మిగతా 2లో

రీ సర్వేలో దిద్దుబాటు పనులను

# 30లోగా పూర్తి చేయాలి


అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

- ఫ్రీ హోల్డ్ భూముల ప్రక్రియ పై జాగ్రత్తలు తీసుకోండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రీ సర్వేపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దిద్దుబాటు పనులను నవంబర్ 30లోపల పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో పద్మజ, ఆర్డీవోలు మల్లికార్జునరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దాసు అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 211 గ్రామాలలో రీ సర్వే పూర్తయిందని, రీ సర్వేలో భూ సమస్యలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని దిద్దుబాటు పనులను నవంబర్ 30లోగా పూర్తి చేయాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు. రోవర్‌తో, భౌతికంగా కొలతలు వేసినా ఒకే విస్తీర్ణం వస్తుందన్న విషయాన్ని రైతులకు వివరించడంతో పాటు విస్తీర్ణంలో సాగుచేసి ఉంటే సంబంధిత పంటలపై కూడా రీ సర్వే చేయించాలని తహశీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో 7 జాతీయ రహదారుల నిర్మాణ మిగతా 2లో

రీచ్‌ల వద్దే కాకుండా ఎక్కడి నుంచైనా

# ఇసుకను తీసుకెళ్లొచ్చు

- గ్రూపులుగా ఏర్పడి ఇసుకతో వ్యాపారం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోండి
- కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో ఉచిత ఇసుక విధానంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి టీ జీ భరత్


రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో వినియోగదారులందరికీ ఉచిత ఇసుక అందివ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయం నుండి కర్నూలు జిల్లాకలెక్టర్‌పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, మైనింగ్ శాఖ డిడి రవిచంద్‌లతో మంత్రి టి.జి భరత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలందరికీ మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానంఅమలు చేస్తోందన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు మిగతా 2లో


పొంగిపొర్లుతున్న

# వేదావతి (హగరి)నది..

- కర్నాటక,ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెగిపోయిన రాకపోకలు
- నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తొట్లెలు వేయని వైనం..


ఉధృతంగా ప్రవహిస్తున్న వేదావతి నది

**హాలహర్వి,మేజర్‌న్యూస్:** కర్నాటక,ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లో ప్రవహిస్తున్న వేదావతి(హగరి)నది పైబాగన ఉన్న అనంతపురం,కర్నాటక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పొంగిపొర్లుతుంది.హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామం సమీపంలో ప్రవహిస్తున్న వేదావతి నదివల్ల కర్నాటక ప్రాంతం లోని బసరకోడు ప్రాంతాలకు రాకపోకలు ఆగిపోయాయి. హాలహర్వి మండలంలోని సరిహద్దు ప్రాంతాలకు కర్నాటక సరిహద్దు ప్రాంతాలకు వేదావతి నది అడ్డుగా ఉండడంతో ఇరువైపుల ఉన్న మిగతా 2లో



సూర్య



# రీచ్‌ల వద్దే కాకుండా ఎక్కడి నుంచైనా ఇసుకను తీసుకెళ్లొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు అవసరమైన ఇసుకను రీచ్‌ల వద్ద నుండే కాకుండా ఎక్కడి నుంచైనా తీసుకోవచ్చుని చెప్పారు. నది సమీప గ్రామాలు, పట్టణాలకు చెందిన వారు తమ నిర్మాణ అవసరాలకు ఇసుకను తవ్వి ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా తీసుకెళ్లొచ్చన్నారు. దీని వల్ల ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. తక్కువ ధరకే ఇసుక లభ్యమయ్యే పరిస్థితులు కల్పించినట్లు మంత్రి చెప్పారు. జేసీబీలతో ఇసుకను తవ్వి.. ఒకే చోట నిల్వ చేసి అక్రమంగా సంపాదించాలని చూస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రూపులుగా ఏర్పడి ఇసుక కొరత సృష్టించి వ్యాపారం చేయాలనుకుంటేచూస్తూ ఊరుకోమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉచిత ఇసుక విధానం అమలవ్వాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి తీసుకొస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో ఉన్న ఇసుక విధానానికి తమ కూటమి ప్రభుత్వంలో అమలుచేస్తున్న ఉచిత ఇసుక విధానానికి ప్రజలకు స్పష్టమైన తేడా కనిపించాలన్నారు. ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరూ ఇసుక విషయంలో ఇబ్బందులు పడకూడదన్నారు. ఇసుకను తవ్వి జిల్లా సరిహద్దులు దాటించి అమ్ముకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# రీ సర్వేలో దిద్దుబాటు పనులను 30లోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులు జరుగుతున్నాయని వీటికి సంబంధించి భూ సేకరణ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 544డి, 340సి, 440, 167కె రహదారులకు సంబంధించి రోడ్ల విస్తరణకు అదనపు భూములకు భూ సేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. 340సికు సంబంధించిన 1.98కి.మీ పరిధిలోని 650మీటర్ల పొడవుగల రోడ్డుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎన్‌హెచ్ పిడికి పంపితే సంబంధిత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని పెండింగ్‌లో ఉన్న 9 సమస్యలను పరిష్కరించాలన్నారు. సీఎంఓ ఫిర్యాదులు రీఓపెన్ అయితే సంబంధిత కారణాలను వివరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూ శాఖకు సంబంధించి 630 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని బియాండ్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు ఎస్ఎల్ఏ సమయం ముగిసే సమయానికి పరిష్కరించడం వల్ల నాణ్యతగా ఉండడం లేదన్నారు. ఫిర్యాదుదారులకు అర్థమయ్యే రీతిలో తెలుగులో అర్థవంతంగా రాసి ఎండార్స్ ఇవ్వాలన్నారు. ఆరోగ్య సంబంధిత సమస్యలకు సంబంధించి ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25లక్షల వరకు ప్రభుత్వం సమకూరుస్తుందని ఇందుకు సంబంధించిన దరఖాస్తులను కూడా వెంటనే పంపాలన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలపై డీఆర్డీఏతో చంద్రన్న బీమా వర్తించని అర్హత పొందిన దరఖాస్తులను మాత్రమే కలెక్టరేట్‌కు పంపాలన్నారు. జిల్లాలో 14,280 ఎకరాలకు సంబంధించిన ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి స్వయం సంతకాల ప్రతులను అందజేయాలన్నారు. డీవియేషన్ చేసిన భూములు వివరాలను కేటగిరిల వారిగా పంపాలన్నారు. ప్రభుత్వానికి



హాజరైన ఆర్డీవోలు, తహశీల్దార్లు, తదితరులు

నివేదించిన 65,380 ఎకరాల్లో 14,214ఎకరాల డీవియేషన్ చేసినట్లు పేర్కొన్నారన్నారు. 1652 ఎకరాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలిపారు. జిల్లాలో నిబంధనలు పాటించకుండా ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిందని ఇందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు కూడా సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 264 ఎకరాలు సర్వీస్ ఇనాం భూములకు కూడా డీవియేషన్ నివేదికలు ఇచ్చారని అందుకు గల కారణాలను వివరించాలన్నారు. ఆర్ఓఆర్ కేసులకు సంబంధించి ఎండార్స్ ఇవ్వకుండా స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర విష్ణు చరణ్ మాట్లాడుతూ రీ సర్వే పనులు పూర్తి చేయడంతో పాటు కోర్టు కేసులకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 261 సాగు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా వచ్చేనెల 6వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. శ్మశాన వాటికలకు సంబంధించి స్థలాలను గుర్తించి సంబంధిత నివేదికలను అందజేయాలని సూచించారు.

# రోడ్డు పైనే మురుగు నీరు పారుదల..

**పట్టించుకోని పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరంతా రహదారి పైనే ప్రతినిత్యం నీరు ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంత బురదమవుతుందని గ్రామస్తులు తెల్పుతున్నారు. మురుగు రోడ్డుపై పారుదల అవుతున్న పట్టించుకోనే నాథుడే కరువైయ్యాయన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అంతే కాకుండా విశాలంగా ఉన్న రహదారి కాలక్రమేణ అక్రమంగా ఇంటి నిర్మాణాలు, అరుగు కట్టలు నిర్మించుకోవడం వల్ల అటు ప్రజలు ఇటు వాహనాలు రాకపోకలకు మరీ ఇబ్బందికరంగా మారిందని వాహన చోదకులు వాపోతున్నారు. ఇంత ఇబ్బందికరంగా ఉన్న మరింత అటు గ్రామ పంచా



యతీ సర్పంచ్ గాని ఇటు గ్రామ పంచాయతీ కార్యదర్శి కాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులువాపోతు న్నారు. అలాగే ప్రతి ఎన్నికల్లో వివిధ పార్టీల మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపిస్తే మీ గ్రామానికి కావలసిన రోడ్డు. సిమెంట్ రోడ్లు. తాగునీరు వీధి దీపాలు. డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరస్తామని హామీలు ఇచ్చి తమ చేత ఓట్లు వేయించుకొని తీరా గెలిచిన తరువాత తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో మొత్తం జనాభాపదివేలకు పైగా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు. అధికారులు కూడా గ్రామ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని.గ్రామంలో ఏళ్లు గడుస్తున్నా సిసి రోడ్లు. తాగునీరు. కూడాసక్రమంగా లేకపోవడంతో ప్రజలు ప్రజా ప్రతినిధులు. అధికారులు పై ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో ప్రధాన రహదారి కిరువైపుల డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని. మురుగు నీరంతా ప్రధాన రోడ్డు పై పారుదల కాకుండా చూడాలని అలాగే గ్రామంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# నెట్‌బాల్ పోటీలకు కొంతలపాడు పాఠశాల విద్యార్థులు ఎంపిక

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

68వ ఎస్‌జీఎఫ్ అండర్-14, 17 బాలబాలికల నెట్‌బాల్ క్రీడాంశంలో ఆర్.కొంతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సావిత్రి తెలిపారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడాంశాలలో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు క్రిష్ణవేణి, నాగప్రసూన, మధుమతి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# ఎస్‌ఆర్‌బీసీ కాలువకు గండి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే రబీలో పంటలు సాగు చేసేందుకు రసాయనిక ఎరువులు విత్తుకొని శనగ సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్న రైతులకు ఈ కాలువ నీరు ప్రవహించడంతో రసాయనిక ఎరువులన్ని నీటి పాలయ్యాయని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎస్ఆర్‌బీసీకి గండి పడడంతో మరింత నష్టాన్ని మిగిల్చిందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఆర్‌బీసీ కాలువపై గత కొన్నేళ్ల నుండి ముళ్లపొదలు, గడ్డి పెరిగి అస్తవ్యస్తంగా ఉన్న కాలువలను ఎస్ఆర్‌బీసీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ ఏడాది అధిక వర్షాల వల్ల కాలువకు గండి ఏర్పడి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్ఆర్‌బీసీ కాలువకు పడిన గండిని పూడ్చి కాలువను పునఃరుద్దరించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పొంగిపొర్లుతున్న వేదావతి(హగరి)నది..

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల ప్రజలకు భందాలు చాలా ఎక్కువగా ఉంటాయి.అయితే నది గత రెండు రోజులుగా ఉదృతంగా ప్రవహిస్తుడడంతో నదిలో తొట్టెలు కూడా వేయడానికి వెనుకంజ వేస్తున్నారు. నది పొంగిపొర్లి ప్రవహిస్తుడండంతో పరివాహక ప్రాంతంలోని పంటలు మునిగిపోయాయి. రైతులకు తీవ్ర నష్టం కలిగినట్లు తెలిసింది. వేదావతి నది ద్వారా తుంగభద్ర నదికి ఏడాదికి దాదాపు 50 టిఎంసిల నీరు ప్రవహిస్తుంది.వృథాగా పోతున్న నీటిని అడ్డుకట్ట వేసి 8టిఎంసిల నీటిని నిల్వ చేయడానికి టిడిపి ప్రభుత్వం 2014లో 1900 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయగా వైసిపి ప్రభుత్వం రీ టెండర్ ద్వారా 1600 కోట్లకు తగ్గించి మూడు టిఎంసిలకు కుదించింది. అయితే తిరిగి టిడిపి ప్రభుత్వం రీటెండర్‌లను రద్దు చేయడంతో యథావిధిగా 8టిఎంసిల నీటిని నిల్వ చేయడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.తొందరలో రిజర్వాయర్‌లు నిర్మించి ఆలూరు నియోజకవర్గ ప్రజలను,రైతులను ఆధుకోవాలని కోరుతున్నారు.

# పొలం పిలుస్తుందితో రైతులకు ఎంతో మేలు


**పాములపాడు ,మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆత్మకూరు డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయ అన్నారు బుధవారం మండల పరిధిలోని పాములపాడు జూటూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మినుము పంటపై అవగాహన కల్పిం చారు. వరి పంటకు తోలుచు కండం మరియు ఆకు ముడత నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి హేమలత, వి ఏ గాయత్రి, రామాం జనేయులు, ఎంపీఈవో చాంద్ బాషా రైతులు పాల్గొన్నారు.




# భూ సమస్యల పరిష్కారాలకే గ్రామసభలు

**డిప్యూటి తహశిల్దార్ చంద్రశేఖర్**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** రైతుల భూ సమస్యల పరిష్కారానికై గ్రామ సభలను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిందని, కావున ప్రజలు, రైతులు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి తహశిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తబురుజు గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు, ప్రజల నుండి భూ సమస్యలకు సంబందించిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ జగదీష్, విఆర్ఓలు గోవిందు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


రైతు నుండి వినతులను స్వీకరిస్తున్న డిటి చంద్రశేఖర్, అధికారులు

# వెల్దుర్తి ప్రాజెక్ట్ నందు మునగాకు పోషక కార్యక్రమం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్ట్ పరిధిలోని క్రిష్ణగిరి మండలంలోని కటారు కొండ, ఆలంకొండ, పులిచెర్ల గ్రామ పంచాయితీలలోని అంగన్‌వాడి కేంద్రాలలో బుధవారం అంగన్‌వాడి టీచర్ల సమక్షంలో మునగాకును వండుకొని తినడం వలన కలిగే ప్రయోజనాలు, అందులో ఉండే పోషకాల గురించి గర్భవతులకు, బాలింతలకు, హక్కుదారులకు, గ్రామప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కటారుకొండ గ్రామ అంగన్‌వాడి టీచర్ శంకరమ్మ, పులిచర్ల అంగన్‌వాడి టీచర్ చాందినీ, ఆలంకొండ అంగన్‌వాడి టీచర్ వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, సురేఖ, సాహిదా, అంగన్‌వాడి ఆయాలు పాల్గొన్నారు.



ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ క్రైమ్‌లపై

# అవగాహన ఉండాలి

## ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ వెంకటరామిరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** విద్యార్థులు వారి తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, కళాశాల నందు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లకు దూరంగా ఉండాలని, అలాగే సైబర్ క్రైమ్‌పై కూడా అవగాహన కలిగి ఉండాలని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్సై మధుసూదన్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యపైనే దృష్టి సారించాలని, కాలేజ్ దశలో యుక్తవయస్సు ఉంటుందని, ఈ వయస్సులో కళాశాల యందు జూనియర్స్‌పై ర్యాగింగ్, అమ్మాయిలను ఈవ్‌టీజింగ్ వంటివి చేయడం వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. అలాగే యుక్తవయస్సులో వాహనాలను అతివేగంగా నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోవల్సి వస్తుందని, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలు కావడం, ప్రేమ వ్యవహారాలు వంటివాటికి విద్యార్థులు దూరంగా ఉంటే భవిష్యత్తు బంగారుమయంగా మారుతుందన్నారు. విద్యార్థి దశలో కేసులు అంటూ, కోర్టుల చుట్టూ తిరుగడంతో జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని సూచించారు. ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు మీకు తెలిసినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేటువంటివి మీ దృష్టికి వచ్చినా, ఏవైనా సమస్యలు ఎదురైన 1930, 100, 112 నెంబర్లకు సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఎన్‌ఎస్‌ఎస్ పిఓ నవీన్‌పాతీ, అధ్యాపకులు రామకృష్ణయ్య, నవీన్, సత్యబాబు, ఓబులేసు, వెంకటరమణ, మద్దిలేటి, ముస్తక్, వెంకటేశ్వర్లు, శంకరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# 1400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారి బట్టీలపై దాడులు నిర్వహించి తయారికి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసి బట్టీలను బగలగొట్టడం జరిగిందని ఎక్సైజ్ శాఖ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని సిద్ధాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరెండెంట్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సిద్దాపురం గ్రామం అటవీ ప్రాంతంలో రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో నాటుసారా తయారికి సిద్దంగా ఉన్న 1400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. నాటు సారా తయారు, విక్రయం, రవాణ చట్టరీత్య నేరమని, గ్రామాల్లో సారాను తయారు చేసిన ప్రోత్సహించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సారాకు సంబంధించి గ్రామాల్లో సమాచారం అందించి నాటుసారా నిర్మూలనలో భాగస్వాములు కావాలని, సమాచారం అందించిన వారిపేర్లను గోప్యం ఉంచుతామని అన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ జగదీష్, హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణుడు, కానిస్టేబుల్ రామచంద్రుడు, బాదుల్లా, టీ. కృష్ణుడు, సత్యనారాయణ రాజు, తిక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో

# 103వ ఆత్మబంధు అంత్యక్రియలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 103 అనాథ మృతదేహాలకు ఆత్మబంధు కింది అంత్యక్రియలు చేయడం జరిగిందని ద్రోణాచలం సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామ సమీపంలో ఉన్న పొలాలలో వారం క్రితం రైలుపై నుండి కిందపడి ఒక వ్యక్తి చనిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానిక పొలాల రైతులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అనాథ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, అనాథగా గుర్తించి అంత్యక్రియల కోసం ద్రోణాచలం సేవా సమితి సభ్యులను కోరారు. దీంతో సభ్యులు ఆ మృతదేహాన్ని తీసుకొని హిందూ సాంప్రదాయ పద్దతిలో డోన్ హిందూ స్మశాన వాటికలో అనాథ మృతదేహాన్నికి అంత్యక్రియలు చేశారు. అంత్యక్రియలకు అవసరమైన ఖర్చును ప్రొద్దుటూరుకు చెందిన కీర్తిశేషులు వై.నారాయణరెడ్డి కుమారుడు చరణ్‌తేజరెడ్డి భరించారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సేనికులు షాదిఖాన రాజా, పానిపూరి మురళీ, తాహెర్‌భాషా, రైల్వే జీఆర్పి పోలీసులు హెడ్ కానిస్టేబుల్ మధు, సుధాకర్, కానిస్టేబుల్ నరసింహలు పాల్గొన్నారు.



అనాథ శవానికి అంత్యక్రియలు చేసిన సేవా సమితి సభ్యులు, దాతలు

## క్రైం స్పాట్

### కాల్వబుగ్గ ఆలయం మాజీ ఈవోపై కేసు నమోదు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వ గ్రామంలో వెలసిన బుగ్గ రామేశ్వర స్వామి ఆలయ మాజీ ఈఓ పై ఓర్వకల్లు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసామని ఎస్ఐ తెలిపారు. కాల్వబుగ్గ ఆలయంలో ఉన్నతాధికారులకు తెలియకుండా అకౌంట్లో కోటి 30 లక్షలు అవినీతి చేశారని ఆలయ ఈవో మద్దిలేటి మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఈవో డిఆర్ కె వి ప్రసాద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐతెలిపారు.

### అనారోగ్యంతో ఆటో డ్రైవర్ శివయ్య మృతి

గ్రామంలో అందరివాడుగా పేరొందిన శివయ్య



**ఆలూరు, మేజర్‌న్యూస్‌:** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ గొల్ల శివయ్య(55) అనారోగ్యంతో మృతి చెందారు.బుధవారం మొలగవల్లి గ్రామంలో అనాగగ్యోంతో మృతిచెందిన డ్రైవర్ శివయ్య మృతదేహానికి టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రాంనాథ్ యాదవ్, అశోక్ యాదవ్, సర్పంచ్ మోహన్‌రాజ్, మాణిక్య, గోపాల్, అంజినయ్య, శివస్వామి, భూపేష్, ఆటో డ్రైవర్‌లు యువరాజు, సూరి, ప్రసాద్, రాముడు, నరసింహులు, జగదీష్, నెట్టేకంటయ్యలు పూలమాల వేసిసంతాపం తెలిపారు. గ్రామంలో అందిరవాడుగా ప్రజలతో కలిసిమెలిసి ఉండేవారని ప్రయాణాలలో శివయ్యను ఎక్కువ శాతం ప్రజలు తమ డ్రైవర్‌గా పెట్టుకొని సుదూర ప్రయాణాలు చేసేవారని నిదానమే ప్రదానం అనే మాటను ఆదర్శంగా తీసుకొని జీవితం సాగించే శివయ్య అనారోగ్యంతో మృతి చెందడం భాధాకరమని గ్రామస్థులు తెలిపారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆధుకోవాలని వారు కోరారు. అలాగే సిపిఐ సీనియర్ నాయకులు ఎర్రిస్వామి తండ్రి వెంకటేష్ మరణం పట్ల వారు తమ సానుభూతి తెలిపారు.

### గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పోలీసు స్టేషన్ పరిధిలోని తమ్మడపల్లె దారిలో ఉన్న ఎస్.ఆర్.బి.సి సబ్ కెనాల్‌లో బుధవారంనాడు గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని బనగానపల్లె పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా మహిళ ఆనవాళ్లు గుర్తించినట్లయితే బనగానపల్లె పోలీసులకు సమాచారం ఇవ్వవలసినదిగా బనగానపల్లె సి.ఐ 9221101124 , బనగానపల్లె ఎస్.ఐ 9121101042 నెంబర్లకు సమాచారం ఇవ్వవలసినదిగా వారు తెలిపారు.

### లారీ బోల్తా



బోల్తా పడ్డ లారీ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :**(చాగలమర్రి పట్టణం గుండా సాగే 40 వ జాతీయ రహదారి బైపాస్ లో కూలూరు రస్తా సమీపంలో లారీ బోల్తా పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.చెన్నై నుండి తెలంగాణా లోని షాద్‌నగర్‌కు బొగ్గు లోడుతో వెల్తున్న ఏపి 39 విఎఫ్ 2328 లారీ కూలూరు రస్తా సమీపంలోకి రాగానే అదుపు తప్పి ప్రమాదవశాత్తు బోల్తా పడి పల్టీలు కొట్టింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ మురుగన్‌కు స్వల్ప గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న టోల్ ప్లాజా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ డ్రైవర్ కు టోల్ ప్లాజా అంబులెన్సు సిబ్బంది ప్రధమ చికిత్స చేసారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటనపై విచారణ చేపట్టారు.

ఎరువుల దుకాణాలను వ్యవసాయశాఖ జె.డి.వరలక్ష్మి

# ఆకస్మిక తనిఖీ

- గూళ్యంలో దాదాపు 25 ఫర్టిలైజర్ షాపులు మూతవేసిన వైనం
- జిల్లా అధికారి వస్తున్న విషయం ముందే ఉప్పందించిన వ్యవసాయ అధికారులు

**హాలహర్వి, ఆలూరు,మేజర్ న్యూస్‌:** హలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మి అకస్మికంగా ఎరువుల దుఖాణాలను తనిఖీ చేపట్టారు.అందులో భాగంగా వ్యవసాయ అధికారి శివ శంకర్ ఆద్వర్యంలో మండలంలోని గూళ్యంగ్రామంలో ఉన్న దాదాపు 30 ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడానికి వెళ్లగా కేవలం మూడు షాపులు మాత్రమే తెరచి ఉంచడంతో వాటిలోని రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులలో రైతులతో సంతకాలు చేయించాలని ఎరువుల దుఖానాల డీలర్‌లను ఆదేశించారు.అలాగే గాదిలింగేశ్వర దేవాలయం మెయిన్ బజార్‌లో ఉన్న ఎరువుల దుఖణాలను తనిఖీ చేయడానికి వెళ్లగా దాదాపు 25 ఫర్టిలైజర్ దుఖానాలను డీలర్‌లు మూసివేయడంతో తనిఖీలు చేపట్టలేకపోయారు.జిల్లా అధికారి వస్తున్న విషయం వ్యవసాయ సిబ్బంది ముందే ఉప్పు అందించడంతో చాలా మంది షాపులు మూసివేశారు. కారణం రికార్డులు సరిగ్గా మెయింటేన్ చేయకపోవడం లైసెన్సులు సరిగ్గా లేకపోవడంతో షాపులను మూసివేసినట్లు తెలిసింది. గ్రామంలో కేవలం కామధేను,కిసాన్ వాసవి షాపులు మాత్రమే రికార్డులు సక్రమంగా కలిగిఉన్నట్లు వారు తెలిపారు.త్వరలో జిల్లా అధికారులతో కలిసి గూళ్యం గ్రామంలో ఫర్టిలైజర్ షాపులపై దాడులు చేస్తామని ఒకవేల రికార్డులు ఉంటే మరుసటిరోజు ఏడిఏకు చూపించాలని వారు తెలిపారు.అయితే మండ ల వ్యవసాయ అధికారులకు మాత్రం నెలనెలా మామూళ్లు ముడుతు న్నాయని అందుకే జిల్లా అధికారులు వస్తున్న విషయం ముందే తెలియచెప్పి వారిని కాపాడారని రైతులు ఆరోపిస్తున్నారు.ఇలా లైసెన్సులేని ఎరువుల దుఖాణాల నుండి కొన్న మందులు నాసిరకంగా కేవలం బయో మందులు అందిస్తూ రైతులను ముంచుతున్నారని వారు ఆరోపించారు. ఏదిఏమైనా రైతులకు మాత్రం ఆయా షాపుల యాజమాన్య గుట్టు తెలిసిపోయింది.

జిల్లా వ్యవసపాయ అధికారి వరలక్ష్మి ఆలూరు ఏడిఏ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. కురువళ్లిలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చినట్లు వారు తెలిపారు.అయితే అధిక వర్షాల వల్ల పంటనష్టపోయిన రైతులను ఆధుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నారాయణరెడ్డి జె.డిని కోరారు.సమావేశంలో ఏ.ఓ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.





వ్యవసాయ శాఖ జె.డి.వస్తున్న విషయం తెలుసుకొని మూతవేసిన ఫర్టిలైజర్ షాపులు.



గూళ్యం గ్రామంలో ఎరువుల దుఖాణాలను పరిశీలిస్తున్న జె.డి

సూర్య



# పులికనుమ పైప్‌లైన్‌ను పరిశీలించిన తహశీల్దార్



పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న తహశీల్దార్

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సాతనూరు గ్రామసమీపంలో పులికనుమ ప్రాజెక్టు పైపు పగిలిపోయిన స్థలంను తహశీల్దార్ నిత్యానందరాజులు పరిశీలించారు. అలాగే ఎఓ రాజు పరిశీలించడం జరిగింది. నష్టపోయిన పంటలను నమోదుచేసుకొని జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ తిక్కస్వామి, విఆర్ఓ బాలస్వామి, వీరేష్, హనుమంతు, ఏసుదాసు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి



గ్రామసభలో పాల్గొన్న సబ్‌కలెక్టర్

**కోసిగి మేజర్ న్యూస్:** రైతులు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని సబ్–కలెక్టర్ భరద్వాజ్ రైతులను కోరారు. బుధవారం కోసిగిలోని పెండేకల్ గ్రామరైతులకు తహశీల్దార్ నిత్యానందరాజులు, డిప్యూటి తహశీల్దార్ రుద్రగౌడు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్‌కలెక్టర్ భరద్వాజ్ పాల్గొని అర్జీలను స్వీకరించడం జరిగింది. రైతులు తమ భూ సమస్యలను ఉంటే ఈ గ్రామసభ ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు. రీసర్వేలో ఏమైనా తప్పులు జరిగి ఉంటే వాటిని సరిచేసుకొనుటకు మంచి అవకాశం అన్నారు. ప్రతి రైతు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శాంతిరాం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**పాణ్యం, మేజర్ న్యూస్:** మండలంలోని సుగాలి మెట్ట గ్రామంలో కస్తూరిభ గాంధీ బాలికల పాఠశాలలో శాంతిరాం జనరల్ హాస్పిటల్ వారిచే బుధవారం ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. పాఠశాలలోని 200ల మంది బాలికలకు ఉచిత రక్త పరీక్షలు, వైరల్, మలేరియా జ్వరం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరం నందు డాక్టర్ కే సురేష్, డాక్టర్ బి సురేష్ స్కూల్ మేనేజర్ ఏ లలిత, శాంతిరాం వైద్యశాల సిబ్బంది వై వి రమణ, ఎం మూర్తి, వై సుబ్రహ్మణ్యం, శ్రీ సురేంద్ర, అఖిల్, పవన్ పాల్గొన్నారు.

# 2014 నుంచి సెమిస్టర్‌లో ఫెయిలైన వారికి సదవకాశం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో 2014 నుంచి 2018వ సంవత్సరం మధ్యతో డిగ్రీ చదివి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు వన్‌టైం ఛాన్స్ కింద పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. 2014 నుంచి 15,16,17, 18 సంవత్సరాలలో జాయిన్ అయి డిగ్రీ పూర్తి చేసుకోకుండా మిగిలిపోయిన విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ నాయక్, రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

## – ఆర్‌ఎం రజియా సుల్తానా



బస్టాండ్‌లో వసతులను పరిశీలిస్తున్న ఆర్‌ఎం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నంద్యాల జిల్లా ఏపీయస్‌ఆర్‌టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా సూచించారు. బుధవారం కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్‌ను ఆయన తనిఖీ చేశారు. ప్రయాణికులకు సమయ పాలనలో బస్సులు నడపాలని బస్సులు ఆగిపోకుండా ఎప్పటికపుడు కండీషన్‌లో ఉండేలా చూడాలని ప్రైవేటు వాహనాల కంటే ఆర్టీసీలోనే ప్రయాణం మెరుగ్గా ఉంటుందని ప్రయాణికులు అనుకునేలా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నామన్నారు. కోవెలకుంట్ల డిపోకు రీప్లేస్‌మెంట్ క్రి ంద మూడు కొత్త బస్సులు వచ్చాయని వీటిని వెంటనే పునరుద్ధరించడం జరిగిందన్నారు. బస్టాండ్ ఆవరణం ఎపుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని డీఎం తిరుపత య్యకు ఆర్‌ఎం సూచించారు. బస్టాండు ఇన్‌గేట్ వైపు రోడ్డు అధ్వాన్నంగా ఉందని వాటి స్థానంలో కొత్త రోడ్డ వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల భూ సర్వేపై సమస్యల వెల్లువ

- ఎల్.పి నెంబర్లు లేకుండా ఆన్లైన్ చేయాలి
- అధికార్లు దృష్టికి తీసుకువచ్చిన ఏ కోడూరు రైతులు



వినతులు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో భూ స్వచ్ఛీకరణ పేరుతో తీసుకొచ్చిన రీ సర్వే పై రైతుల నుండి పెద్ద ఎత్తున సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.రీ సర్వే సమస్యల పరిష్కారం కోసం ఏ కోడూరు గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన గ్రామ సభలో రైతుల పెద్ద ఎత్తున తమ సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. 220 అర్జీలు రైతుల నుండి అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో డిటి జగన్నాథం మాట్లాడుతూ గ్రామసభ ద్వారా రైతుల నుండి స్వీకరించిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. నిష్ఠినం తేడాలు, ఎల్ పి నంబర్లలో మార్పులు చేర్పులతో పాటు భూ సమస్యలను నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకొని పరిష్కరిస్తామని డి టి గురునాథం తెలిపారు. ఎల్పిఎం నెంబర్లు లేకుండా తమ భూములను ఆన్లైన్ నందు సర్వే నెంబర్ల ప్రకారం నమోదు చేయాలని ఏ కోడూరు గ్రామ రైతులు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పాత పద్ధతి ప్రకారం తమ భూములను ఆన్లైన్లో నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ రవీంద్ర పాల్, మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, వి.ఆర్.ఓ ఆది శేషయ్య, గ్రామ సర్పంచ్ జ్ఞానభరణం, గ్రామ సర్వేయర్లు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం




**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రిసర్వే లో వచ్చిన భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులతో పరిష్కార దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తాసిల్దార్ విద్యాసాగర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, గ్రామ సర్పంచ్ చంద్ర గోవర్ధనమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రీ సర్వే పేరుతో గ్రామాల్లో సర్వే చేసి రైతులకు ఇబ్బందులే ఏర్పడేలా చేశారని దీంతో సర్వే పూర్తయిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం భావించి గతంలో జరిగిన ఈ సర్వే వల్ల నష్టపోయిన రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని రైతులు వారి సమస్యలను అధికారుల దృష్టికి అది రూపంలో తీసుకొని రావాలని అన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ అర్జీలను పరిశీలించి నిర్ణీత సమయంలోపు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ షర్మిలా రెడ్డి, మండల సర్వేర్ శంకర్ మాణిక్యం, వీఆర్వో పంచాయతీ కార్యదర్శులు విలేజ్ సర్వేర్లు టిడిపి నాయకులు మహబూబ్ బాషా మధు తదితరులు పాల్గొన్నారు.

# మినుము పంటలో తెగుళ్ళపై రైతులకు అవగాహన




రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మినుము పంట సాగులో రైతులు పాటించాల్సిన పద్ధతులు, సాగు విధానంపై అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో మినుపంటలోనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మినుము పంటలో విత్తన శుద్ధి, ఆశించే పరుగులు, తెగుళ్లు గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు. మినుము పంటను ఆశించే తెగుళ్ళ నుంచి పంటను ఏవిధంగా కాపాడుకోవాలతో నివారణ చర్యలు వివరించడం జరిగిందన్నారు. మినుము సాగు చేయాలనుకునే రైతులకు విబిఎన్–8 రకము చిరుసంచులను 100 శాతం రాయితీపై అందజేస్తుందనే విషయాన్ని రైతులకు తెలియజేశామన్నారు. అలాగే పప్పు శనగ విత్తనాలను 25శాతం రాయితీ 50 క్వింటాల్ మంజూరు చేయడం జరిగిందన్నారు. అవసరమైన రైతులు మినుము, శనగ విత్తనాలను తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడులు సాధించాలి

## జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ




మొక్క జొన్న పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** రసాయనాలు వినియోగాన్ని తగ్గించి పంట దిగుబడులు పెరిగేలా రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చి రైతులు అధిక దిగుబడులు సాధించడమే తమ లక్ష్యమని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు.బుధవారం మండలంలోని యర్రగుంట్ల, బండి ఆత్మకూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. యర్రగుంట్ల లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన అవగాహన, నైపుణ్యము కలిగించి,కొత్త పద్ధతులకు అనుగుణంగా పంట ఉత్పత్తిలో అత్యాధునిక సాంకేతికత మెలుకువలు నేర్పించి సాగు వ్యయాన్ని తగ్గించడం, మెరుగైన సాగు పద్ధతులను అవలంబించేల రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడాలని, రసాయన ఎరువులు వాడకం తగ్గించుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం తూఫాను ప్రభావం వల్ల నష్టపోయిన మొక్క జొన్న పంటను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో ఏడిఏ రాజశేఖర్,మండల వ్యవసాయ అధికారిని స్వాతి,వి ఏ ఓ లు అశోక్,అయేషా తదితరులు పాల్గొన్నారు.

# టీజీవీ కళాక్షేత్రానికి 38 నందులు

- కళాక్షేత్రానికి ఆణిముత్యం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య
- యువ కళాకారులకు ఆయనే స్ఫూర్తి
- దర్శకుడు, రచయిత, ఆర్టిస్టుగా రాణిస్తూ..
- నందమూరి కుటుంబంతో ఆయనకు అనుబంధం


నందులతో పత్తి ఓబులయ్య

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్:** కళాకారులకు టీజీవీ కళాక్షేత్రం ఒక నిలయం. ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రదర్శన అవకాశం కల్పిస్తూ ఎంతోమంది కళాకారులకు శిక్షణ నిలయంగా మారుతోంది. టీజీవీ కళాక్షేత్రానిక అధ్యక్షుడు పత్తి ఓబులయ్య. తాను రచయిగా, దర్శకునిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తూ నేటి యువ కళాకారులకు ఆయన ఆదర్శంగా నిలిచారు. ఆయన ద్వారా నటించిన ప్రతి నాటకానికి ఎన్నో అవార్డులు వచ్చాయి. ఇప్పటికీ టీజీవీ కళాక్షేత్రంద్వారా ప్రదర్శించిన అనేక నాటకాలకు దాదాపు 38నంది అవార్డులు వచ్చాయి. అప్పటి ముఖ్యమంత్రి సినీనటుడు నందమూరి తారకరామారావు జీవిత చరిత్ర మీద శతకం రాశారు. స్వయాన ఎన్టీఆర్ ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. 3వ ముద్రణగా అదే పుస్తకాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. 4వ ముద్రణగా ఆవిష్కరింపజేశారు. 4వ ముద్రణగా ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఇలా పత్తి ఓబులయ్య నందమూరి కుటుంబంతో అనుబంధం ఏర్పడింది. ప్రస్తుతం పత్తి ఓబులయ్య జగదేక సుందరితామ, సెల్ పురాణం అనే


ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

నాటకాలు రాశారు. వీటిని త్వరలోనే ప్రభుత్వం నిర్వహించే నంది నాటక పోటీల్లో ప్రదర్శించనున్నారు. నేటి యువతరంతోపాటు ప్రజల సెల్‌ఫోన్ ప్రభావం వల్ల కలిగే అనర్థాలుగురించి ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు పత్తి ఓబులయ్య తొమ్మిది పుస్తకాలు రాశారు.


పులిస్వారీ నాటక ప్రదర్శన

అనేక పాశ్చత్య సాంఘిక, సామాజిక నాటకాలకు దర్శకునిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన రాసిన పులిస్వారీ నాటకం మన రాష్ట్రంతోపాటు కర్ణాటక, తెలంగా రాష్ట్రాల్లో కూడా ప్రదర్శించి అనేక బహుమతులు తెచ్చిపెట్టింది. టీజీవీ కళాక్షేత్రం నుంచి 2012, 2013, 2014, 2015, 2016, 2017 సంవత్సరాల్లో నందులను కైవసం చేసుకుంది. ఆయన చేసిన రచనలు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయి. టీజీవీ కళాక్షేత్రం యువ కళాకారులకు ఒక నిలయంగా ఉంటోంది. నాటక రంగంలో రాణించాలనుకునే వారికి అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోంది. ప్రతి ఏటా నిర్వహించే నంది నాటక ఉత్సవాల్లో టీజీవీ కళాక్షేత్రం పాల్గొని నందులను అందుకుంటోంది. టీజీవీ కళాక్షేత్రాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పత్తి ఓబులయ్య పాత్ర ఎంతో కీలకమని చెప్పవచ్చు.

## మతిస్థిమితం లేని వ్యక్తికి రూ.3 వేలు పింఛన్

### – సొంత డబ్బులతో పింఛన్ అందించిన బి.సి ఇందిరమ్మ


పింఛన్ అందజేస్తున్న బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మరోసారి ధాతృత్వ గుణాన్ని చాటుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అవసరమయితే సొంత డబ్బులు ఖర్చుపెట్టైన కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం బి.సి కుటుంబం యొక్క నైజం 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామంలో పర్యటించిన బి.సి జనార్ధన్ రెడ్డి స్థానికంగా ఉండే చాకలి పుల్లమ్మ కుమారుడు మతిస్థిమితం లేక ఇబ్బంది పడుతున్న దృశ్యం చూసి వారు చలించిపోయారు. వెంటనే ఎన్నికల్లో గెలిచినా గెలవకపోయినా సొంత డబ్బులతో ప్రతి నెల 3వేల ఫించన్ ఇస్తానని చాకలి పుల్లమ్మ కుటుంబానికి హామి ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట మరువకుండా 5 నెలలుగా 3వేల రూపాయల ఫించన్ అందజేస్తున్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో వివిధ వృత్తి పనులు చేసే కార్మికులకు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి తక్షణ సాయంగా నష్టపరిహారం గాయపడిన కార్మికుల కుటుంబానికి 20వేల రూపాయల పరిహారం అందిస్తూ బి.సి జనార్ధన్ రెడ్డి తన దయాగుణాన్ని చాటుకుంటూ ప్రజల మన్ననలను పొందుతూ ముందుకెలుతున్నారు.

## సామాజిక సేవలో సినీనటుడు ప్రభాస్ ముందంజ

### – ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ప్రభాస్ అభిమానులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆస్పరిలో సినీ నటుడు ప్రభాస్ జన్మదిన వేడుకలను ప్రభాస్ ఫ్యాన్స్ మండల అధ్యక్షులు మేకల రంగనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ సమీపంలో ప్రభాస్ ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు కేక్ కట్ చేసి బాణ సంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీనటుడు ప్రభాస్ పెద్దనాన్న కృష్ణంరాజు అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ద్వారా నటనను నేర్చుకొని సామాజిక సేవలో ముందున్నారన్నారు. అందులోభాగంగానే తెలంగాణ, ఆం.ప్ర.లో భారీ వర్షాల వలన నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారం చెల్లించడంలో రూ.కోట్లు ఇవ్వడంలో ముందువరుసలో ఉన్నారని కొనియాడారు. ప్రభాస్ మాదిరిగానే సామాజిక సేవలో ఆయన అభిమానులుగా మేము కూడ మా వంతు సహాయసహకారాలు సామాజిక సేవ చేయడానికి ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్, రవి, కార్తీక్, సుభాన్, సలీమ్, శివ, ప్రభాకర్, అజీద్, జాని, దీనేష్, తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ప్రభుత్వం ఆదుకోవాలి

### – చేతివృత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఆం.ప్ర. రజకదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యులు పేర్కొన్నారు. బుధవారం రజకవృత్తిదారుల సమాఖ్య జిల్లా సదస్సు అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ, సమాజ అవసరాలు తీర్చడానికి గుర్తుల విభజన జరిగిన నాటి నుండి తరతరాలుగా రజక వృత్తిదారుల వృత్తిని కొనసాగిస్తూ, మానవుడి పుట్టుక నుండి మరణం వరకు అన్ని శుభ, అశుభ కార్యాల్లో రజక వృత్తిదారులు లేనిదే సమాజంలో ప్రజలు తమ అవసరాలు తీర్చుకోలేరు. బట్టలను శుభ్రపర్చడంలో రజకుల వృత్తిదారులు నిరంతరం శ్రమ చేస్తున్నారన్నారు. రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో సమస్యల


జిల్లా సదస్సులో మాట్లాడుతున్న రజక సంఘం రాష్ట్ర నాయకులు

పరిష్కారానికి పూనుకోవాలని రజక వృత్తిదారుల సమాఖ్య ముందుగా రజిత సంఘం జెండాను రజక సంఘం సీనియర్ నాయకులు నరసింహులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు హరికృష్ణ, నాగప్ప, చేతివృత్తిదారుల జిల్లా కార్యదర్శి విరుపాక్షి, జిల్లా రజక సంఘం నాయకులు పెద్దయ్య, కౌలుట్ల, నరసింహులు, పురుషోత్తం, గోపాల్, బజారే గాజిలింగప్ప, రఘునాథ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని కలిసిన శ్రీనివాసులు


ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి కర్నూలు, ,నంద్యాల జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కె.శ్రీనివాసులు బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకను శాలువాతో సత్కరించి పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గొర్రెల పెంపకందారుల చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, కురువ ధనుంజయ, వెంకటరాముడు, పర్ల శేఖర్, పెద్దబీచుపల్లి, శేషన్న, మద్దిలేటి, మురళీమోహన్ పాల్గొన్నారు.

## కొమరోలులో పొలం పిలుస్తుంది




**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనీ కొమరోలు గ్రామంలో వ్యవసాయశాఖ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా కందిపంట పొలాలను సందర్శించారు. వారు మాట్లాడుతూ కంది పంటలో పూత పిందెలు కాయలను గూడుగా చేసుకొని గూడూలోపలే ఉంటూ లోపల పదార్థాలను పంట దిగుబడితగ్గుతుందన్నారు. నివారణకు ఇండక్సికార్బ్ వన్ ఎంఎల్ తయోడికార్బ్ ఒక గ్రాము ఎసిపేట్ 1.5 గ్రామ్ ఇంటర్నెట్ కలిపి పిచికారి చేయాలని ఖరీఫ్ లో వేసిన పంటల ఈ పంట జాబితాను అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఉంచడం జరిగిందని ఏవైనా అభ్యంతరాలు ఉంటే సరి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ చంద్రుడు ఏఈఓ భాస్కర్ రైతు సేవా కేంద్ర సిబ్బంది సుబోద్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండలాన్ని పారిశ్రామిక హక్కుగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం హర్షణీయమని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీష పాషా అన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి హైకోర్టు పరిశ్రమలు తెచ్చి సంపాదన సృష్టించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వంటి ఆలోచన ముందు చూపు ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని మహిళలను ఆర్థికంగా మెరుగుపరిచారని ఓర్వకల్లులో డ్రోన్ హబ్ కోసం 300 ఎకరాల కేటాయించడం హర్షించాదగ్గ విషయమని వీటి ద్వారా రాష్ట్ర సంపద పెరిగి నిరుద్యోగ సమస్య రూపుమాపుతుందని అదేవిధంగా పరిశ్రమల వలన జనజీవన స్రవంతికి ప్రజల జీవన విధానానికి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుతున్నామన్నారు.

## ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిపంచాయతీ కార్యదర్శి రోహిణి, ఆధార్ ఏడీ కౌసల్య అన్నారు. కె.మార్కాపురం, కొంగనపాడు గ్రామాల్లో ఆధార్ క్యాంపులను నిర్వహించారు. ప్రజలు తమ ఆధార్‌కార్డులను తప్పక అప్‌డేట్ చేయించుకోవా లన్నారు. కె.మార్కాపురంలో 14, కొంగనపాడులో 13ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ జరిగినట్లు వారు తెలిపారు.

సూర్య



# మండల అభివృద్ధికి మరో రూ.20 కోట్లతో ప్రతిపాదనలు

**- అంటువ్యాధులు సోకకుండా గట్టి చర్యలు**
**- మండల సభ్య సమావేశం పాల్గొన్న నాయకులు,అధికారులు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలో పలు గ్రామాలలో సీసీరోడ్లు డ్రైనేజి పనులకు గాను మరో రూ. 20 కోట్లు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పీఆర్ఎఈ శివశంకర్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో సమావేశం భవనం నందు మండల సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు ఎంపీపీ నసూరుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగాశివశంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ. 2 కోట్లుతో 16 పనులు చేపట్టామని అందులో నాలుగు పనులు పూర్తి అయ్యాని తెలిపారు. జనవరి లోపు మిగతా


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి

పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఆర్డబ్లుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాగునీటి సమస్యలను తీర్చేందుకు గాను మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు వేముగోడు. తిప్పనూరు, బోదేపాడు. కున్నూరు, కులుమాల, గుల్లమరుసు, గ్రామాలకు జలజీవన్ మిషన్ కింద నిధులు మంజూరయ్యాయని కొన్ని గ్రామాలలో పనులు చేస్తున్నామన్నారు. అగ్రహారం, బైలుప్పల,గంజహళ్లి గ్రామాలలో తాగునీటి సమస్యనుపరిష్కరించేందుకు గాను రూ. 13 కోట్లు నిధులను ప్రభుత్వ విడుదల చేయాలని కోరతూ ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. వైద్యులు కార్తీక్ మట్లాడుతూ అంటువ్యాధులు ప్రభలే సీజన్ కావడంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు ఈగలు ప్రభలకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవో హేమలత. ఎంఈవో రామాంజినేయులు, ఉపాధిహామీ ఏపీఎం మహబూబాబ్ బాషా, ఇతర అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి, పలుశాఖ అధికారులు ఆయా గామాల ఎంపీటీసీలు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కంకర గుర్రెడ్డి కలాశాల నందు విద్యార్థినీ విద్యార్థులతో నూతన హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసె న్సు కలిగి ఉండాలని రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ఎన్నో రకాల ప్రమాదాలు



బ్యానర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

జరుగుతున్నాయని వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ రూల్స్ ను పాటించి వాహనాన్ని నడపాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ అధికారులు ప్రమోద్ జోషి, శ్రీకాంత్బాల్, ప్రోటం మునల్, కళాశాల ప్రిన్సిపల్ సదాశివమూర్తి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా రీ సర్వే సమస్యల పరిష్కారం - తహశీల్దార్ సుభద్ర


రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ మాధవ్

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రీ సర్వే ద్వార జరిగిన భూముల తప్పుల నమోదును రెవెన్యూ గ్రామ సభల ద్వార పరిష్కారం చేస్తామని తహశీల్దార్ సుభద్ర తెలిపారు. బుధవారం మండలంలోని గుండుపాపల గ్రామంలో తహశీల్దార్ సుభద్ర , డిప్యూటీ తహశీల్దార్ మాధవ్ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభద్ర మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వే ద్వార ఆన్లైన్ నందు తప్పుగా నమోదు కాబడిన భూ యజమానికి సంబంధించిన పేర్లు సవరింపుతోపాటు ఎల్.పి.ఎం నెంబర్లు తేడా వంటి సమస్యల పరిష్కారంపై ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ గ్రామ సభలో రైతుల నుండి 43 అర్జీలు స్వీకరించినట్లు వాటిలో జాయింట్ ఫీల్డ్కు సంబంధించి 9అర్జీలు, విస్తీర్ణ వ్యత్యాసాలకు సంబంధించి 31, మ్యుటేషన్ కొరకు 1, మిస్మ్యాచ్ ఫోటో , పేరుకు సంబంధించి 2 అర్జీలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. వీలైనంత త్వరగా గ్రామ సభలో వచ్చిన భూ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. మండలంలోని రైతులు ఆయా గ్రామాలలో జరిగే గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్ర, డిప్యూటీ తహశీల్దార్ మాధవ్, రీ సర్వే డి.టి శ్రీనివాస రెడ్డి, వి.ఆర్.ఒ మురళీ మోహన్ , గ్రామ టీడీపీ నాయకుడు గోపవరం విశ్వనాథ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ నాగప్రసాద్, గ్రామ సర్వేయర్లు నాగార్జున, కార్తిక్ , గంగాధర్, వందన, సుకన్య, హన్నా ప్రశాంతి, సచివాలయ సిబ్బంది రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు క్రీడాంశములందు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు.బుధవారంజరిగిన అభినందసభలో ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పండు, మనీషా, సమీరా అండర్ 17 సాఫ్ట్బాల్ నందు హరినారపుసింహ, సునీత అండర్ 14 సాఫ్ట్ బాల్ నందు, చిన్న సంకీర్తన స్టాండ్ బై కింద మరియు అండర్ 17 హ్యాండ్ బాల్ బి నవ్య శ్రీ,ఎం షాహిద్ లు అండర్ 14 నందు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నందు జరిగినటువంటి సాఫ్ట్బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో మరియు నంద్యాలలో కే ఎన్ ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీ నందు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను,పిడి దాదాపీర్,పిఈటి భారతి లను ఉపాధ్యా


ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం,ఉపాధ్యాయులు

యులు ఐ డి కె శాస్త్రి, శ్రీనివాసులు,మహబూబ్ బాషా, రాజశేఖర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నారాయణమూర్తి, నరసింహారెడ్డి ,శివ శంకర్, శ్రీనివాసులు, హరిహర నాథ్ రెడ్డి, మాబు భాష, మోహన్ రాజు, సురేష్ అప్ప, బాబు కుమార్, దేవమని, ప్రవీణ కుమారి ,మల్లికార్జున తదితరులు అభినందించారు.

# బీరవోలులో గ్రామ సభ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమాన్ని బుధవారం నాడు బీరవోలు గ్రామంలో తహశీల్దార్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భూములకు సంబంధించిన భూ సమస్యలు వాటి పరిష్కారాలపై గ్రామ సభ కార్యక్రమాలను సమస్యలు పరిష్కారమయ్యేలా రెవెన్యూ అధికారులు పని చేస్తున్నారని ఈ సమస్యలపై వచ్చిన అర్జీలు పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చేస్తామన్నారు. గ్రామంలో వివిధ సమస్యలపై 29 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రాఘవేంద్రరావు, మండల సర్వేయర్ గీతా గాయత్రీ, అఖిల, సంగీత, నాయక్, వి.ఆర్.ఒ బాష, మధు, నాగేశ్వర రావు, వెంకట సుబ్బారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.




# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

**వేముగోడు లో పల్లె నిద్రచేపట్టిన సీఐ**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాలలో శాంతిభద్రలకు ఎవరైనా ఎంతటివారైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐగంగాధర్ అన్నారు. బుధవారం మండలంలోని వేముగోడు గ్రామం లోపల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎలాంటి తగాదాలు, కలహాలు ఉన్న తక్షణమే పోలీస్టేషన్కు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరాలు జరిగినవెంటనే 1930 అనే నెంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. గా కార్య క్రమంలో గ్రామస్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజలతో కలసి మాట్లాడుతున్న సీఐ గంగాధర్

# భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



కులుమాలలో మాట్లాడుతున్న తహసీల్దార్ కుమారస్వామి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**రీసర్వేలలో జరిగి పొరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని తహసీల్దార్ కుమారస్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కులుమాల గ్రామంలో రెండవ రోజు భూ సర్వే గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఈ సభకు రైతులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. గ్రామ రైతులు దాదాపు 100 మంది పైగానే తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు. మాకు రావాల్సిఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రైతుల దగ్గర నుంచి వినతి పత్రాలను తహసీల్దార్ స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడ లతూ సమస్యలతో కూడిన వినతి పత్రాలను తీసుకున్నాము మండలంలో సభలు నిర్వహిస్తున్నాము కావున అన్ని గ్రామాలలో గ్రామసభలు పూర్తి అయిన తరువాత పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ శిరీషా, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ఖోఖో లో ఎంపికైన గని విద్యార్థిని

**గడివేముల, మేజర్ న్యూస్:**



మండలంలోని గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న తొగుట జ్యోతి ఖో ఖో లో జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఇమామ్ వలీ తెలిపారు. ఖోఖోలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన తొగుట జ్యోతిని ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయుల సిబ్బంది, పాఠశాల చైర్మన్ టి వెంకట్ నాముడు, విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుని సత్కరించి అభినందించారు.

# విలువలు పెంచేందుకే కస్టమర్ కేర్ మహెూత్సవ్ ప్రారంభం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కస్టమర్ కేర్ మహెూత్సవ్ ప్రారంభం మహెూత్సవ్ ఈనెల 23 నుండి డిసెంబర్ 24 తేదీ వరకు దేశవ్యాప్తంగా ఉన్న టచ్ పాయింట్ లో సంస్థ కొనుగోలు దారులకు ఆహ్లాదపరిచే విధంగా.. వాటాదారులు అందరి తోనూ సత్సంబంధాలు బలవపదం చేయాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ,తమ మొదటి వాణిజ్య వాహనాన్ని 1954 అక్టోబర్ 23న మార్కెట్లోకి విడుదల చేసినట్లు టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీస్ వాఘ్ పేర్కొన్నారు. అందువల్లనే అక్టోబర్ 23 మాకు ప్రత్యేకమైన రోజు అని.. అందువల్లనే తాము కస్టమర్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కస్టమర్ లందరూ సమీపంలోని టాటా అధికృత సేవ కేంద్రాలు సాదరంగా ఆహ్వానిస్తున్నాయని తెలిపారు.

# అధికంగా ఎన్ఆర్ఐ గరుడ మొక్కజొన్న పంట దిగుబడి

**-పంట దిగుబడిపై రైతులకు అవగాహన**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** ఎన్ఆర్ఐ గరుడ-157 హైబ్రిడ్ మొక్కజొన్న పంట అధికంగా రావడం పట్ల రైతులకు ఎన్ఆర్ఐ సిబ్బంది అవగాహన కల్పించారు. నంద్యాల జిల్లా మిడుతూరు మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామానికి చెందిన రైతు కురువ ఓబన్న బైరాపురం గ్రామ పొలిమేరలో వేసిన నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంటను ఎన్ఆర్ఐ వైస్ ప్రెసిడెంట్ కే సాంబశివరావు,రీజినల్ మేనేజర్ రమేష్ నాయుడు, కర్నూలు, అనంతపురం ఎస్ఓ లు శివ ప్రసాద్,వరేంద్ర పంట పొలాన్ని వారు బుధవారం ఉదయం పరిశీలించారు. మిగతా మొక్కజొన్న పంటల కన్నా ఎన్ఆర్ఐ గరుడ మొక్కజొన్న పంటలు అధికంగా దిగుబడి రావడంతో రైతు ఓబన్న సంతోషం వ్యక్తం చేశారు. ఈ పంట దిగుబడి గురించి పొలం దగ్గర బైరాపురం,చెరుకు చెర్ల గ్రామాల రైతులకు దిగుబడి గురించి ఎన్ఆర్ఐ వైస్ ప్రెసిడెంట్ సాంబశివరావు అవగాహన కల్పించారు. వచ్చే సంవత్సరం నుండి ఈ విత్తనాలను రైతులు తీసుకొని అధిక పంటల ద్వారా అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రైతు మిర్చి,లలిత సీడ్స్ డీలర్లు మరియు చెరుకుచెర్ల, బైరాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.


అధిక దిగుబడిని పరిశీలిస్తున్న రైతులు

## కటారుకొండ విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీలకు ఎంపిక



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కటారుకొండ గ్రామ విద్యార్థినీలు డి.వైష్ణవి,సి.రాణి, రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీలకు ఎంపికైయ్యారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవిందరెడ్డి అన్నారు.కర్నూలు అవుట్‌డోర్ స్టేడియం నందు జరిగిన అండర్–14 మరియు 17 పోటీలకు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని ఆయన తెలిపారు.అండర్ –17 ఖో–ఖో విభాగంలో నవంబర్ 2 నుండి 4 వరకు అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో డి.వైష్ణవి పాల్గొంటుందని ఆయన పెర్కొన్నారు. ఇరువురు విద్యార్థినీలు ఎంపిక కావడంతో ఫిజికల్ డైరెక్టర్ రంగస్వామిని పలువురు అభినందించారు.

## పంట పొలాల పరిశీలన

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని పాత గోపల్లె రస్తాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అడ్డవాగు పొంగి నీట మునిగిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా హుసేన్‌సా,పక్రుద్దీన్,హుసేన్ భాష,రహంతుల్లా,మాబాష,తదితర రైతులు సాగు చేసిన మొక్కజొన్న, కంది పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి .వరద నీరు పంట పొలాల్లో నిల్వ ఉండటంతో మొక్కలు కుళ్ళి పోయాయన్నారు.దీంతో పంట దిగుబడి రాక నష్ట పోవాల్సి వస్తోందని బాధిత రైతులు ఏఓతో మొరపెట్టుకున్నారు.నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు వాపోయారు ఏఓ స్పందించి దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి పరిహారం కోసం నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు.



పరిశీలిస్తున్న ఏఓ

## రాష్ట్రస్థాయి పోటీలకు బురాన్ దొడ్డి క్రీడాకారులు

**- అభినందించిన ఎస్. ఎం.సి. ఛైర్మెన్ డిష్ వెంకటేష్**



**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూరందొడ్డి పాఠశాలలో క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఎంసి చైర్మన్ డిష్ వెంకటేశ్వర్లు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తున్న క్రీడాకారులను అభినందించారు. కోకో సైకిల్ మరియు రబ్బీ క్రీడాంశాలలో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి స్కూల్ గేమ్ ఫెడరేషన్ కు మంచి పేరు తీసుకొచ్చారని మునుముందు జాతీయ స్థాయి క్రీడాలలో క్రీడాకారులు రాణించాలని అన్నారు.పాఠశాల టెక్నాలజీస్ నిర్మల వసంత , ఫిజికల్ డైరెక్టర్ సత్యను అభినందించారు.

## రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలి..

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని కేపీజీ హై స్కూల్ ఏడవ తరగతి విద్యార్థి కవీష్ సాఫ్ట్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం తరపున అపోస్మా అధ్యక్షులు అమీర్ భాష బుధవారం కవీష్ ను అభినందించారు. రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మధు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రఫీలు పాల్గొన్నారు.



ప్రతిభ క్రీడాకారులతో అమీర్ భాష

## క్రీడాకారులకు మల్లెల ఆర్థిక సాయం



క్రీడాకారులకు నగదును అందజేస్తున్న మల్లెల

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :**

సంతోష్ ట్రోఫీ ప్రాబబుల్స్ జట్టులోకి ఎంపికైన క్రీడాకారులు వీరేష్, వంశీ వివేకానంద, సంతోష్ లకు ఆల్ ఇండియా క్రిస్టియన్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు క్రీడాకారులకు 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎమ్మిగనూరు ఫుట్బాల్ క్లబ్ కు చెందిన క్రీడాకారులు ఎంపిక పట్ల కోచ్ మాబూ సాహెబ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లెల గ్రూప్ ఆల్ఫ్రెడ్ రాజు మాట్లాడుతూ భవిష్యత్తులో క్రీడాకారులకు మా సహాయం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.

## దిన్నెదేవరపాడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

**కర్నూల్‌స్పోర్ట్స్,మేజర్ న్యూస్ :** కర్నూల్ మండల పరిధిలోని దిన్నె దేవరపాడు అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఉమ్మడి కర్నూల్ జిల్లాలో వున్న 12బాలికల గురుకుల పాఠశాల, రెండు బాలుర గురుకుల పాఠశాల , ఒక్క కాలేజీ విద్యార్థులచే గురువారం దిన్నే దెవరపాడు గురుకుల పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆయా పాఠశాలల విద్యార్థులు వారి ప్రతిభను కనరిచి గెస్ట్ అధికారులను మెప్పించారు. 4 థీమ్ లుగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ అందులో జూనియర్ విభాగంలో జూపాడుబంగ్లా, అల్లగడ్డ, డి డి పాడు,అరెకల్,వెల్దుర్తి పాఠశాలల నుండి 8 మంది విద్యార్థులు, సీనియర్ విభాగంలో డిడిపాడు, పత్తికొండ, చిన్న టేకూరు,కంబాలపాడు,వెల్దుర్తి పాఠశాలల నుండి 8 మంది విద్యార్థులు ఉత్తమ విజ్ఞానంతో గెస్టలను మెప్పించిన వీరు మొత్తం 16మంది జోనల్ కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అరుణ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ సివి.కృష్ణ రెడ్డి , డిసిఓ శ్రీదేవి ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



సైన్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న డిసిఓ శ్రీదేవి



సైన్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్నా ప్రిన్సిపాల్ అరుణ కుమారి

## రీ సర్వేలో తప్పులను సరిదిద్దుతాం..

**కే. హరికృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్**

**గడివేముల మేజర్ న్యూస్:** మండలంలోని దుర్వేసి గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన గ్రామసభలో రీ సర్వేలో వచ్చిన 26 అర్జీల భూ సమస్యల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని డిప్యూటీ తహసిల్దార్ కే హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్వహించిన రిసర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దటానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామసభ నిర్వహించారని తెలిపారు. చాలామంది రైతులు భూ విస్తీర్ణం తగ్గింపు, పత్రాలు తప్పులు, చనిపోయిన వారి పేర్లు ముద్రింపు, జాయింట్ ఎల్‌పి నంబర్లు మార్చాలని తదితర సమస్యలతో 26 మంది రైతులు పజిల్ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే రైతుల సమస్యలను పరిష్కారం చేస్తామని రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు అందజేయాల కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

**నంద్యాల టౌన్,మేజర్ న్యూస్:**

ఈనెల 29,30వ తేదిలలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియాసివిల్ సర్వీసెస్ ఉద్యో గులకు 19 క్రీడాంశముల లో మహిళలు మరియు పురుషులు ఎం పికలునిర్వహించబడుతాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజు తెలిపారు.ఌ29తేదీ జిల్లా ఎంపిక పోటీలు నిర్వహించు క్రీడాంశ ముల వివరములు అథ్లెటిక్స్,బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, క్యారమ్స్, క్రికెట్, ఫుట్బాబాల్, హాకీ,కబడ్డీ, లాన్ టెన్నిస్, మరియు, వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్,30 తేదీన జిల్లా ఎంపిక పోటీలు నిర్వహించు క్రీడాంశముల వివరములు స్విమ్మింగ్,టేబుల్ టెన్నిస్, వాలీబాల్,చెస్, కుస్తీ, బెస్ట్ ఫిజిక్యూ, మ్యూజిక్, డాన్స్,అండ్ షార్ట్ ప్లే,యోగ, మరియు,ఖో ఖో.ఆల్ ఇండియా సివిల్ సర్వీసులకు అర్హులైన ఉద్యోగులు, తమ ఉద్యోగ గుర్తింపు మరియు ఆధార్ తో పాటు సంబంధిత క్రీడా దుస్తులతో పైన పేర్కొన్న తేదీలలో ఎంపిక పోటీలకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పద్మావతి నగర్ స్టేడియం నందు హాజరు కావాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజు తెలిపారు.ఈతపోటీలను 30వతేదీన కర్నూల్ జిల్లాలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థఈతకొలనులో ఈతపోటీలను నిర్వహించబడును కావున ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు అందరూ ఉదయం 9 గంటలకు హాజరు కావలెను. జిల్లాస్థాయిలో ఎంపికైన సివిల్ సర్వీసెస్ ఉద్యోగులను నవంబర్ 6 తేదీ నుండి 9వ తేదీ వరకు క్రింద తెలిపిన వివిధ వేదికలలో రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

## వాహనదారులకు లైసెన్స్ తప్పని సరి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ పొంది ఉండాలని సీఐగంగాధర్ అన్నారు. బుధవారం సాయంత్రం గాజులదన్నె ప్రాజెక్ట క్రాస్రోడ్డు దగ్గర వాహనతనిఖీ చేపట్టారు. వాహన దారులు ఎంవీ పత్రాలు లేనివారి పై కేసులు నమోదు చేశారు. పత్రాలులేని మరో పది మంది కి జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణ చేసేటప్పుడు ఓవర్ లోడ్ ప్రమాదకం కావున అందులో ప్రయాణం చేయవద్దన్నారు. ప్రయాణికులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యం.. ఎంపీడీవో

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు మండల కేంద్రంలోని ధనలక్ష్మి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఉల్లాస్ కార్యక్రమం వయోజన విద్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలకు నిరక్షరాసులైన మహిళలను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని ఈనెల 24 లోపు ఏపీఎంకు అందజేయవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏపిఎం ఉమామహేశ్వరమ్మ, పర్యవేక్షణ అధికారి శ్రీనివాసులు, ఎంఈఓ సుహాసిని, అంగన్వాడి, సిబ్బంది సీసీలు వివో ఏలు పాల్గొన్నారు.



## సంపూర్ణ అక్షరాస్యతకే ఉల్లాస్

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :**

సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకై ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమం చేపట్టిందని ఇన్చార్జ్ ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్,ఎంఈఓ అనురాధ లు తెలిపారు.చాగలమర్రి పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో వయోజన విద్యా కార్యక్రమంపై మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలో వెయ్యి మంది నిరక్ష్యరాసులను గుర్తించి వారికి చదువు నేర్పించాలని పదిమందికి ఒకరు వాలంటరీ చొప్పున అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ మ్యాచింగ్ బ్యాచింగ్ ప్రక్రియను ఐకెపి వెలుగు శాఖ చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి తాహెర్ హుస్సేన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఐకెపి ఎపిఎం నాగమ్మ, మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సూర్య



## నేరాల సంఖ్య తగ్గించేందుకే
# పోలీసు వ్యవస్థ పని చేస్తోంది

- రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి
- ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : డీఎస్పీ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** పోలీసులు నిత్యం నేరాల సంఖ్య తగ్గించేందుకు పోలీసు వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. బుధవారం జూపాడుబంగ్లా పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన స్టేషన్ పరిసరాలను, గదులు, రికార్డులను పరిశీలించి పోలీసు స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలను జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను, పరిసరాలను పరిశీలించి ఆయన సంతృప్తికి వ్యక్తం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాహనాలు నడిపే వాహనాదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు ప్రతిఒక్కరు పాటించాలని డివిజన్ పరిధిలో నేరాల సంఖ్య తగ్గించేందుకే ఇక్కడ పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. జూపాడుబంగ్లా స్టేషన్ పరిధిలో


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

కేసులను పెండింగ్ లేకుండా కేసులు ఛేదిస్తున్నామని అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ కేసులపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వాహనాలు నడిపేవారు ప్రమాదాలకు గురికాకుండా రోడ్డు భద్రతా నియమావళిపై ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు పోలీసుశాఖ వారి తరుపున


స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డీఎస్పీ రామాంజి నాయక్

అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. అలాగే గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయనతో పాటు రూరల్ సీఐ టి.సుబ్రమణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణ, ఏఎస్ఐ మేరి జయంతి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిసిఆర్‌లో నిరంతర పర్యవేక్షణ ఉండాలి

- జిల్లా ఎస్పీ ఆదేశాలు


సిసి కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసు కంట్రోల్ రూమ్‌లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. బుధవారం ఆయన పిసిఆర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు . పోలీసు కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయబడిన 250 సిసి కెమెరాల పనితీరును అక్కడి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఇన్స్‌పెక్టర్‌తో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిసి కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. సిసి కెమెరాలతో నేర నియంత్రణతోపాటు శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో మేలన్నారు. ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వెంటనే సంఘటనలు జరిగిన ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. సిసి కెమెరాలను ముఖ్యమైన కూడళ్లను, ప్రధాన రహదారుల్లో మాత్రమే కాకుండా పట్టణంలోని అపార్ట్‌మెంట్‌లకు, వ్యాపార సముదాయాలకు, పట్టణ శివారు ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


బాధిత కుటుంబ సభ్యులకు చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధిత కుటుంబ సభ్యులకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం తన కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామానికి చెందిన తలారి రామసుబ్బమ్మకు 90 వేల రూపాయలు, అలాగే దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన చేకూరి శకుంతలకు 81 వేల రూపాయలు, ఉయ్యాలవాడ మండలం కర్ర హర్షిత్ రెడ్డికి రెండు లక్షల రూపాయలు చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అఖిలప్రియ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తాం:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు త్వరలోనే నూతన భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే అఖిల ప్రియ అన్నారు . ఎద్దుల పాపమ్మ డిగ్రీ కళాశాలలో పెంకులు విరిగిపడి గాయపడిన శ్వేత అనే విద్యార్థికి నంద్యాలలోని ప్రైవేట్ హాస్పిటల్లో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స అందించారు. బుధవారం ఎమ్మెల్యే కళాశాల యాజమాన్యాన్ని పిలిపించుకొని త్వరలో ఆ బిల్డింగ్ లేకుండా కొత్త బిల్డింగ్ కట్టించాలని దానికి సంబంధించిన నిధులన్నీ కలెక్టర్ తో మాట్లాడామని, త్వరలోనే వర్క్ స్టార్ట్ చేయాలని తెలిపారు. అనంతరం గాయపడిన శ్వేత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ త్వరలోనే కొత్త బిల్డింగ్ కట్టిస్తామని ఆ బిల్డింగ్ శ్వేతతోనే ఓపెనింగ్ చేపిస్తానని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే ను కలిసిన స్కిల్ డెవలప్మెంట్ జిల్లా మేనేజర్:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఎమ్మెల్యేను గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలియజేశారు.

# టౌన్‌హాల్‌ను ఎందుకు నిరుపయోగంగా ఉంచారు

- ఆర్డీవోను ప్రశ్నించిన కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలకు తలమానికంగా ఉన్న మున్సిపల్ టౌన్‌హాల్‌ను ఎందుకు నిరుపయోగంగా ఉంచాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, అధికారులను ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మున్సిపల్ టౌన్‌హాల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ టౌన్‌హాల్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. టౌన్‌హాల్‌ను పరిశుభ్రంగా ఉంచి వినియోగంలోకి తేవాలన్నారు. టౌన్‌హాల్‌లో దయాస్, సిట్టింగ్, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర మరమ్మతులు ఏమైనా ఉంటే వివరాలు ఇవ్వాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


టౌన్‌హాల్ గురించి అధికారులను ప్రశ్నిస్తున్న కలెక్టర్ రాజకుమారి



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయండి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** భావివైద్యులుగా లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేయాలని, వైద్య రంగంలో పరిశోధనలతో సరికొత్త వైద్య పద్ధతులను కనిపెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీట్‌లో ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించిన చిన్నటేకూరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాల ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులను శాలువాతో సత్కరించి పెన్నును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్యులుగా సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీవో శ్రీదేవి, ఐటీ మెడికల్ అకాడమీ డైరెక్టర్ ప్రత్యూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ బైరెడ్డికి ఘన స్వాగతం


ఎంపి బైరెడ్డి శబరికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని నంద్యాలకు వచ్చిన ఎంపి డా. బైరెడ్డి శబరికి ఆళ్లగడ్డ జనసేన ఇన్‌చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, నరహరి విశ్వనాథ్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వ పర్యటనలో భాగంగా ఆమె మూడురోజులు ఆస్ట్రేలియాలో పర్యటించి అక్కడి పార్లమెంట్ సమావే శంలో భారత దేశ ఔన్నత్యాన్ని, కీర్తిని పెంపొందించారన్నారు. అక్కడి పార్లమెంట్‌లో ఎంపి బైరెడ్డి శబరి ప్రసంగించి అక్కడి ప్రధాన మంత్రి, ఎంపిలతోపాటు ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ తెలుగు వారి మన్ననలను పొందారన్నారు.

# మార్కెట్‌యార్డును సందర్శించిన ఎంపీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డును కర్నూలు పార్లమెంటు సభ్యులు బుధవారం సందర్శించారు. యార్డులో జరిగే ఉల్లిగడ్డ క్రయ విక్రయాలు, కాటాలు పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఉల్లిగడ్డల ఉత్పత్తుల వివరాలను, ధరలు తెలుసుకొని వ్యాపారస్తులను మంచి ధరలు ఇవ్వాలని కోరారు. మార్కెట్‌యార్డు అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శి ఆర్.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రహిమాన్, పర్యవేక్షకులు కేశవరెడ్డి, నగేష్ పాల్గొన్నారు.


పంట ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు